# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-1 తేదిః 24.9.2014.

అంగారక గ్రహంపై పరిశోధనల కోసం పంపిన మార్స్ ఆర్బిటర్ మిషన్ (ఎమ్ఓఎమ్)ను విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టడంపై ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అభినందనలు తెలిపారు. ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. అంతరిక్ష ప్రయోగాలలో ఎన్నో అద్భుత విజయాలను సాధించిన దేశాలకు కూడా సాధ్యంకాని ఈ ఘనతను భారతీయులు సాధించటం దేశ పౌరులందరికి గర్వకారణమని ముఖ్యమంత్రి తెలిపారు. శాస్త్ర సాంకేతిక విజ్ఞానం సామాన్య మానవునికి కూడా ఉపయోగపడాలని ఎమ్ఓఎమ్ ద్వారా జరిగే పరిశోధన వల్ల అది సాధ్యమని ముఖ్యమంత్రి అన్నారు.

---------------------------------------------------

సిపిఆర్ఓ టు సిఎం.